క్లుప్తంగా

గెలుపే లక్ష్యంగా పని చేయాలి



రఘునాథపల్లి: స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలని జిల్లా జెడ్పీటీసీల ఫోరం అధ్యక్షుడు బొల్లం అజయ్ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని ఎల్లారెడ్డిగూడెంలో కార్యకర్తల సమావేశంలో ఆయన బూత్ కమిటీని నియమించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకెళ్లి కడియం గెలుపులో బూత్ కమిటీలు భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ మడికంటి మాధవిమధు, మాజీ వైస్ ఎంపీపీ మల్కపురం లక్ష్మయ్య, యూత్ అధ్యక్షుడు దుబ్బాక హరీష్‌గౌడ్, ఎడ్ల బాలరాజ్, మల్కపురం అన్వేష్, శాగ రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మహా అన్నదానం



జనగామ: అమావాస్యను పురస్కరించుకుని వాసవి కన్యకాపరమేశ్వరి సేవా సమితి ఆధ్వర్యం లో శనివారం నెహ్రూపార్కు ఆవరణలో మహాన్నదానం నిర్వహించారు. గత మూడేళ్లుగా అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో అమావాస్య అన్నప్రసాద కమిటీ అధ్యక్షులు తడకమళ్ల నరసింహారావు, రామిని శివుడు, బిజ్జాల నవీన్, శివరామకృష్ణ, సాయినాథ్, కొత్తపల్లి ధనసాగర్, మధు, అంజయ్య, విజయ్ పాల్గొన్నారు.

'పొన్నాల కాంగ్రెస్‌కు రుణపడి ఉండాలి'

జనగామ: రాజకీయ జన్మనిచ్చిన కాంగ్రెస్‌కు పొన్నాల లక్ష్మయ్య రుణపడి ఉండాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆలేటి సిద్ధిరాములు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే, మంత్రి, టీపీసీసీలో పొన్నాలకు గౌరవం కల్పించి, అత్యున్నత గౌరవం ఇచ్చిందన్నారు. బీసీ కార్డుతో ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. 81 ఏళ్ల వయస్సులో పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో రాజీనామా చేయడం దుర్మార్గమన్నారు. ఒట్టిపోయిన పొన్నాలకు బీఆర్‌ఎస్‌లో చేర్చుకోవడంతో ఫలితం లేదన్నారు.

మాజీ సీఎంను కలిసిన ఫౌండేషన్ చైర్మన్

బచ్చన్నపేట : వాస్విక్ ఫౌండేషన్ సేవా సంస్థ చైర్మన్ నిడిగొండ నరేష్‌కుమార్ బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూప్రసాద్ యాదవ్‌ను శనివారం బీహార్‌లోని పాట్నాలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా నరేష్‌కుమార్ మాట్లాడుతూ నవంబర్ 14న ఫౌండేషన్ 4వ వార్షికోత్సవ ఉత్సవాలకు మాజీ సీఎంని ఆహ్వానించామన్నారు. ఆయన వెంట ఫౌండేషన్ వైస్ చైర్మన్ నూకల భాస్కర్‌రెడ్డి, సుప్రీంకోర్టు అడ్వకేట్ సాకేత్ శర్మ, బీహార్ ఎమ్మెల్యే ముకేష్‌జీ, ఆర్జేడీ నేషనల్ యూత్ లీడర్ కన్నా యాదవ్ పలువురు పాల్గొన్నారు.

గట్టయ్యపై వ్యాఖ్యలు చేయడం సరికాదు



తరిగొప్పుల: నిస్వార్థ సేవా భావం కలిగిన తెలంగాణ ముదిరాజ్ మహాసభ జనగామ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్యపై కొందరు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని మండల అధ్యక్షుడు సుంకరి నర్సింహులు అన్నారు. మహాసభ జిల్లా ప్రమోటర్ తుపాకుల సంపత్ ఆధ్వర్యంలో శనివారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా అధ్యక్ష పదవి నుంచి నీల గట్టయ్యను తొలగిస్తామని ఎలాంటి సంబంధం లేని వారు ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. సేవ చేయాలనే ఉద్దేశమే ఉంటే బీసీలకు టికెట్ తీసుకొచ్చేందుకు కృషిచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాజు, సతీష్ పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

జనగామ రూరల్: మండలంలోని చీటకోడూర్ రిజర్వాయర్ పక్కకుంటలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైందని ఎస్సై అరుణ్ తెలిపారు. మృతదేహం గుర్తుపట్టరాకుండా ఉందని ఆరెంజ్, రెడ్ కలర్‌లో షర్ట్ ఉందన్నారు. కేసు నమోదు చేసుకొని విచారణ చేపడుతున్నామని పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని తెలిపారు.



బచ్చన్నపేట : ఆలింపూర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



నర్మెటలో..



చిల్పూరు : మల్కాపూర్‌లో బతుకమ్మలతో వెళ్తున్న మహిళలు

ఘనంగా ఎంగిలి పూల బతుకమ్మ

పితృఅమావాస్య పండుగను పురస్కరించుకొని జనగామ జిల్లా కేంద్రంతో పాటు, మండల కేంద్రం, మండలాల్లోని అన్ని గ్రామాల్లో శనివారం ఎంగిలి పూల బతుకమ్మ ఆటను మహిళలు ఆడారు. ఉదయాన్నే అడవులకు, గట్లకు వెళ్లి తంగేడు పువ్వు, గునుగు, గడ్డి చామంతి పూలను తెంపుకొని వచ్చి అందంగా బతుకమ్మలను పేర్చారు. ఆడపడుచులు నూతన వస్త్రాలు ధరించి బతుకమ్మలను ప్రధాన కూడళ్లలోకి తీసుకెళ్లి అక్కడ పెట్టి పాటలు పాడారు. అనంతరం గ్రా మంలో ఉన్న చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు. మహిళలు తోడుగా తీసుకెళ్లిన ఫలహారాన్ని అందరూ ఇచ్చి పుచ్చుకొని, పసుపును అందరూ వాయినంగా ఇచ్చుకున్నారు. ప్రజాప్రతినిధులు బతుకమ్మ పరిసర ప్రాంతాల్లో అన్ని సౌకర్యాలు కల్పించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

– సాక్షి, నెట్‌వర్క్



జఫర్‌గఢ్ : రామాలయం వద్ద బతుకమ్మ ఆడుతున్న మహిళలు



జనగామ : బతుకమ్మతో మున్సిపల్ చైర్‌పర్సన్ జమున



తరిగొప్పుల : మండలకేంద్రంలో..



కొడకండ్ల : బతుకమ్మలతో వస్తున్న మహిళలు



స్టేషన్ ఘన్‌పూర్‌లో..



దేవరుప్పులలో..



స్టేషన్‌ఘన్‌పూర్ : బతుకమ్మతో వెళ్తున్న మహిళలతో ఎమ్మెల్యే రాజయ్య



రఘునాథపల్లిలో..



లింగాలఘణపురంలో..



జనగామ : రంగప్ప చెరువు వద్ద..

అక్రమ కేసులు బనాయించడం తగదు

దేవరుప్పుల : త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికల నిర్వహణ జరుగకుండా ప్రతిపక్ష నాయకులను నిలువరించేందుకు అధికార పార్టీ యంత్రాంగం అక్రమ కేసులు బనాయించడం తగదని టీపీసీసీ సభ్యుడు డాక్టర్ లక్ష్మీనారాయణనాయక్, సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, బీఎస్పీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాపాక శ్రీశైలం విమర్శించారు. శనివారం గోప్యనాయక్ తండా మహిళచే కాంగ్రెస్ నాయకుడు ఇప్ప పృథ్వీపై కక్ష్యసాధింపు చర్యగా పెట్టిన అక్రమ కేసును నిరసిస్తూ కాంగ్రెస్ కార్యాలయం నుంచి పోలీస్‌స్టేషన్ వరకూ పాదయాత్రగా వెళ్లి ఎస్సై శ్రవణ్‌కుమార్‌తో కేసు పూర్వపరాలపై చర్చించి అక్రమ కేసులు బనాయించకుండా ప్రజాస్వామ్య యుతంగా వ్యవహరించాలని కోరారు.ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత బీఆర్‌ఎస్ నాయకులు ఉపాధి కూలీలకు టిఫిన్, వాటర్‌బాటిల్‌తో కూడిన బ్యాగులు పంచుతున్న విషయం తెలిసి ప్రజాస్వామ్యయుతంగా నిలువరించేందుకు కాంగ్రెస్ నాయకుడు ఇప్ప పృథ్వీరెడ్డి వెళ్లి ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయడంతోనే కక్ష్యసాధింపు చర్యగా అక్రమ కేసుల బనాయించడం సిగ్గుచేటన్నారు. ప్రతిపక్షపార్టీల నాయకులపై కక్ష్యసాధింపు చర్యలు మానుకోవాలని హితవు పలికారు. సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సింగారపు రమేష్, గోపి, మండల పరిశీలకులు వంగాల మల్లారెడ్డి, బీసీ, ఎస్సీ, యూత్ వి భా గాల మండల అధ్యక్షులు గణేష్, సజ్జన్, యాకస్వామి, రామచంద్రునాయక్, భాస్కర్, భిక్షపతి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ లక్ష్మీనారాయణనాయక్

కొత్తవారికి అవకాశం ఇవ్వాలి

స్టేషన్‌ఘన్‌పూర్: నియోజకవర్గంలో దశాబ్దాలుగా గబ్బిలాలుగా పట్టి ఉన్న వారికి బుద్ధి చెపుతూ రాజకీయంగా ప్రజలు కొత్తవారికి అవకాశం ఇవ్వాలని విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకుడు వర్ల కొండ పరశురాములు కోరారు. డివిజన్ కేంద్రంలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఘన్‌పూర్ నియోజకవర్గంలో ఏళ్ల తరబడి కడియం శ్రీహరి, డాక్టర్ తాటికొండ రాజయ్య ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా, డిప్యూటీ సీఎంలుగా పనిచేసినా నియోజకవర్గానికి చేసిందేమి లేదన్నారు. ఇద్దరు కనీసం ఘన్‌పూర్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల తీసుకురాలేని అసమర్థులని విమర్శించారు. కేవలం ఒకరిపై ఒకరు రాజకీయ విమర్శలు చేసుకుంటూ ప్రజలను మభ్యపెట్టడమే తప్ప నియోజకవర్గ ప్రజల సమస్యల్ని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, ఈ ఇద్దరిని కాదని కొత్తవారికి అవకాశం ఇవ్వాలని కోరారు. ప్రజలు ఆశీర్వదిస్తే తాను ఇండిపెండెంట్‌గా అయినా పోటీ చేస్తానన్నారు. కార్యక్రమంలో నరేష్, మహేష్, నరేష్, బదావత్ రాంధన్, జోద్ యాకుబ్, అశోక్, రాజు, ప్రవీణ్, మహేందర్, సదానందం, రాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న పరశురాములు

లోవోల్టేజీతో అందని తాగునీరు



ఖాళీ క్యాన్‌లతో నిరసన తెలుపుతున్న సభ్యులు

చిల్పూరు : స్థానిక బాలవికాస సంస్థ ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌కు లోవోల్టేజీ సమస్యతో మిషన్లు ఆగిపోవడం, మోటార్లు కాలి పోతుండడంతో ప్రజలకు తాగునీరు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత వారం రోజులుగా సమస్య తీవ్రం కావడంతో శనివారం వాటర్ ప్లాంటు ఎదుట సభ్యులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వాటర్ ప్లాంట్ అధ్యక్షుడు శివరాత్రి రాజు, సోమ రవికుమార్ మాట్లాడుతూ బాల వికాసలో 300 మంది సభ్యులు క్యాన్‌ల ద్వారా నీటిని తీసుకెళ్తారు. ఇటీవల విద్యుత్ లోవోల్టేజీ రావడంతో ఇబ్బంది మొదలైందన్నారు. ప్రత్యేకంగా సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు సర్పంచ్ రాజ్‌కుమార్ తెలుపగా వెంటనే విషయాన్ని ట్రాన్స్‌కో అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. సమావేశంలో యాదగిరి, శ్రవంతి, కళాశంకర్, తదితరులు పాల్గొన్నారు.

చేయూత



బచ్చన్నపేట : మండల కేంద్రంలోని ఇందిరానగర్‌కు చెందిన ఓ పేదింటి వృద్ధ దంపతులకు మండలంలోని బసిరెడ్డిపల్లికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు తేలు అంజయ్య చేయూతనిచ్చాడు. శనివారం ఆయన మాట్లాడుతూ ఎవరూ లేని గవధమల్ల లచ్చమ్మ, లక్ష్మయ్య వృద్ధ దంపతులు. 20 ఏళ్లుగా కరెంటు సౌకర్యం లేక చీకటిలో గడుపుతున్నారని చెప్పారు. వారికి నేనున్నానని వారి ఇంటికి వెళ్లి కరెంటు మీటరు కనెక్షన్ ఇప్పించి బోర్డులను బిగించి పర్మినెంట్ లైటింగ్ సౌకర్యం కల్పించానని అన్నారు. దంపతులకు సహాయాన్ని అందించిన అంజయ్యను సర్పంచ్ వడ్డెపల్లి మల్లారెడ్డి, కాలనీ వాసులు అభినందించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కర్నాల వేణుగోపాల్ పాల్గొన్నారు.

బండా ప్రకాష్ నాయకత్వంలోనే పనిచేస్తాం



స్టేషన్‌ఘన్‌పూర్: ముదిరాజ్‌లంతా ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు, శాసనమండలి వైస్‌చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ నాయకత్వంలోనే పనిచేస్తామని ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు లింగనబోయిన శ్రీనివాస్ అన్నారు. శనివారం స్థానికంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బండా ప్రకాష్ ఆదేశాల మేరకు ముదిరాజ్‌ల సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధనకు మహాసభ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. అయితే కొందరు ఉద్దేశపూర్వకంగా ముదిరాజ్‌లను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. ముదిరాజ్‌లకు ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఉన్నచోట అందరం మద్దతిస్తామని చెప్పారు. సంఘం ప్రధాన కార్యదర్శి ము నిగెల రాజు, ఉపాధ్యక్షుడు పొన్నం నాగరాజు, రమేష్, అలుగు సమ్మయ్య, యాదగిరి, నరేష్, కుమార్, కుమారస్వామి పాల్గొన్నారు.

సీఎం సభను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న ఇర్రి రమణారెడ్డి

బచ్చన్నపేట : సీఎం కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఇర్రి రమణారెడ్డి అన్నారు. శనివారం స్థానిక బీఆర్‌ఎస్ కార్యాలయంలో విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని సీఎం ప్రకటించారని మన ప్రాంత అభివృద్ధికి ఆయన కృషి చేస్తారని అన్నారు. సోమవారం జనగామలో సీఎం కేసీఆర్ నిర్వహించే బహిరంగ సభకు అందరూ అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ వడ్డెపల్లి మల్లారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు వడ్డెపల్లి ఉపేందర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు షబ్బీర్, నాయకులు సిద్దారెడ్డి, మూసిని రాజు, నరేందర్, సందీప్‌గౌడ్ పలువురు పాల్గొన్నారు.

వేడుకలు విజయవంతంగా జరుపుకోవాలి

● మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



పాలకుర్తి టౌన్: బతుకమ్మతో ఉషాదయాకర్

పాలకుర్తి/పాలకుర్తి టౌన్: తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రకృతి ఒడిలోనే పూల పండుగను మహిళలు విజయవంతంగా జరుపుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు.ఎంగిలిపూల బతుకమ్మ సందర్భంగా ఆయన అందరికి శుభాకాంక్షలు తెలిపారు. పాలకుర్తి మండల పరిధిలోని 36 గ్రామ పంచాయతీ పరిధిలోని ఆవాస ప్రాంతాల ఇతర ప్రాంతాల నుంచి ఎంగిలి పూల బతుకమ్మ పండుగను శనివారం విజయవంతంగా నిర్వహించారు. పాలకుర్తి, దర్దేపల్లి, మల్లంపల్లి గ్రామాల పరిధిలోని పండుగలకు చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషాదేవి హాజరై బతుకమ్మను ఎత్తుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వీరమనేని యాకాంతరావు తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ ఉత్సవాల్లో ఎర్రబెల్లి ఆటాపాట

దేవరుప్పుల : మండలంలోని నీర్మాల, దేవరుప్పులలో ఎంగిలిపూల బతుకమ్మ ఉత్సవాల్లో పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మహిళలతో ఆటాపాట పాడుతూ రక్తికట్టించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ మహిళల సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ ఉత్సవాల విశిష్టతను ప్రపంచవ్యాప్తంగా చాటాలన్నారు. కార్యక్రమాల్లో సర్పంచ్‌లు ఈదునూరి రమాదేవి, శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీలు మేడ కళ్యాణి వెంకటేశ్వర్లు, తోటకూరి రేణుక కిష్టయ్య, ఏల మంజుల సుందర్ కుమార్, బుక్కా సోమలక్ష్మి పాల్గొన్నారు.

'కాలం చెల్లిన పార్టీలకు స్వస్తి పలకండి'



మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

దేవరుప్పుల : కాలం చెల్లిన రాజకీయ పార్టీలకు స్వస్తి పలికి కొత్త రాజకీయాలకు ఒరవడులు పెట్టే కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు బలపర్చాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శనివారం పర్వతగిరి, దేవరుప్పుల మండల కేంద్రాల్లో వంగ అర్జున్, ఏల సుందర్‌కుమార్ ఆధ్వర్యంలో ఎర్రబెల్లి సమక్షంలో కాంగ్రెస్ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజారంజకమైన పరిపాలన కొనసాగిస్తూ సమగ్రాభివృద్ధికి పాటుపడిన కేసీఆర్‌ను మూడోసారి సీఎంను చేసేందుకు తెలంగాణ సమాజం సిద్ధమైందన్నారు. పార్టీలో చేరిన వారిలో కంకటి శ్రీను, సమ్మిరాజు, సమ్మి చంద్రశేఖర్, రాజు, రమేష్, సురేష్, స్వామి, అంజన్ కుమార్, ఆంజనేయులు, దిలీప్, సాయి, మల్లేష్, ఉదయ్, హరీష్, మున్‌పహాడ్ మాజీ సర్పంచ్ దావుల వెంకన్న, నాయకులు జోగు పరుశరాములు, పరిపూర్ణచారీ, యాదగిరి తదితరులు ఉన్నారు. అనంతరం కడవెండిలో కొడకండ్ల మార్కెట్ డైరెక్టర్ భాషిపాక భిక్షపతికి మాతృవియోగం జరుగగా అంత్యక్రియల్లో పాల్గొని ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తీగల దయాకర్, చింత రవి, మండల నాయకులు పల్లా సుందర్‌రామిరెడ్డి, జోగు వీరస్వామి, మహేష్, హన్మంతు, లీనారెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ రమేష్, మజార్ ఉన్నారు.

కొడకండ్ల : మండలకేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ పేరం లక్ష్మీ శనివారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని మంత్రి అన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై ఆందోళన చెందొద్దు

● ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజయ్య

స్టేషన్‌ఘన్‌పూర్: ప్రభుత్వ పథకాల విషయమై నియోజకవర్గ ప్రజలు ఎవ్వరూ ఆందోళన చెందాలిస్న అవసరం లేదని, ఆరునూరైనా గృహలక్ష్మి, దళిత బంధు, మైనార్టీ, క్రిస్టియన్ బంధు అన్నీ ఇప్పుడున్న ఎమ్మెల్యే చేసినవే వస్తాయని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. డివిజన్ కేంద్రంలోని గాంధీ చౌరస్తా నుంచి శివాజీ చౌక్ వరకు రూ.20 లక్షలు జీపీ, ఎస్ఎఫ్‌సీ నిధుల నుంచి నిర్మాణం చేపట్టిన సెంట్రల్ లైటింగ్ పనులను ఎమ్మెల్యే రాజయ్య శనివారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో డివైడర్, సెంట్రల్‌లైటింగ్, అమరవీరుల స్తూపం తదితర అభివృద్ధి పనులను గొప్పగా చేసుకోవాల్సి ఉండేనని, ఎన్నికల కోడ్‌తో చేయలేకపోయామన్నారు. రానున్న రోజుల్లో సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు ఆశీర్వాదం, సహకారంతో వారి నాయకత్వంలో పనిచేస్తానని, జనవరి 6 వరకు నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉంటానన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్, ఎంపీటీసీలు గన్ను నర్సింహులు, సింగపురం దయాకర్, మునిగెల రాజు, ఉపసర్పంచ్ నీల ఐలయ్య, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం



సూర్యాపేట రహదారిపై రాస్తారోకో చేస్తున్న ప్రతిపక్ష పార్టీలు

దేవరుప్పుల : నిరుద్యోగుల జీవితాలతో బీఆర్‌ఎస్ ప్రభుత్వం చెలగాటమాడుతుందని టీపీసీసీ సభ్యుడు డాక్టర్ లక్ష్మీనారాయణనాయక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సింగారపు రమేష్ విమర్శించారు. శనివారం ప్రతిపక్షాల సడక్‌బంద్ పిలుపు మేరకు జనగామ–సూర్యాపేట రహదారి చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించి తెలంగాణ ప్రభుత్వం తీరుపై నిరసించారు. ప్రత్యేక రాష్ట్ర సాధనలో కీలకమైన ఉద్యోగ నియామకాల విషయంలో కేసీఆర్ సర్కార్ కుట్రపూరిత చర్యలతో ప్రతిష్టాత్మకమైన గ్రూపు పరీక్షల ప్రశ్నాపత్రాలు లీకేజీలు, రద్దు చేస్తూ టీఎస్‌పీసీ యంత్రాగం యువత సహనాన్ని పరీక్షించడం తగదన్నారు. టీఎస్‌పీఎస్సీ బోర్డును రద్దు చేసి పబ్లిక్ సర్వీసు కమిషన్‌ను ప్రక్షాళన చేస్తూ యువతకు రూ.3 లక్షల పరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. కార్యకమంలో సీపీఐ మండల కార్యదర్శి జీడి ఎల్లయ్య, సీపీఎం మండల నాయకులు పయ్యావుల భిక్షపతి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పడమటింటి నరసింహులు, కాంగ్రెస్ నాయకులు ఇప్ప పృథ్వీరెడ్డి, యాకస్వామి, గణేష్, సజ్జన్, అనిల్, రామచంద్రునాయక్, సోమనర్సోజీ, సీపీఎం నాయకులు యాదిరెడ్డి, గొడిశాల రాములు, అనిల్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



దేవరుప్పుల : మండలంలోని సింగరాజుపల్లికి చెందిన బీజేపీ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు పాలడుగు ఉప్పలయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బాధిత కుటుంబానికి బీజెపి రాష్ట్ర నాయకుడు లేగ రాంమోహన్‌రెడ్డి రూ.10వేలు ఆర్థికసాయం అందజేసి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వపరమైన పథకాలు, పార్టీ పరంగా తగిన సాయం అందించేందుకు పాటుపడుతామన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు భాగాల నవీన్ రెడ్డి, గద్దం శోభన్ బాబు, రమేష్, మణెమ్మ పాల్గొన్నారు.